క్లుప్తంగా

ఎస్టీ జాబితా నుంచి తొలగిస్తే ఊరుకోం

తిమ్మాజిపేట: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగిస్తే ఊరుకోమని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వడ్త్యావత్ హుస్సేనీ హెచ్చరించారు. హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన లంబాడీల ఆత్మగౌరవ సభకు లంబాడీలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికి లంబాడీలు గుట్టలు, అడవులలోనే నివాసం ఉంటున్నారన్నారు. తండాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. పాండునాయక్, రమేష్ నాయక్, సత్యంనాయక్, తార్‌సింగ్, పుణ్యానాయక్ ఉన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

కొల్లాపూర్: పట్టణంలోని ఆర్‌ఐడీ ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణపై శుక్రవారం మినీస్టేడియంలో ఫైర్‌స్టేషన్ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ కురుమయ్య మాట్లాడారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఆర్పే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మంటలు ఆర్పే విధానాలను ప్రయోగాత్మకంగా చూపించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్ ఉన్నారు.

సబ్సిడీ స్ప్రింక్లర్ల పంపిణీ

చారకొండ: మండలంలోని సిర్సనగండ్లలో శుక్రవారం హెచ్‌ఓ మహేశ్వరి సబ్సిడీ స్ప్రింక్లర్ల పంపిణీ చేశారు. 19 మంది రైతులకు 60 శాతం సబ్సిడీతో స్ప్రింక్లర్లు, పైపులు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కల్లు సురేందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, కొండల్ రెడ్డి, నర్సింహరెడ్డి, వెంకటయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

26న పీడీఎం సమావేశాలు

కందనూలు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 26న తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా నోడల్ అధికారి వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో విద్యార్థుల ప్రగతి, నీట్, జేఈఈ తరగతులు నిర్వహణ, సైబర్‌నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన, కళాశాల పరిసరాల క్లీనింగ్‌తో పాటు మంజూరైన నిధులపై విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

పీహెచ్‌సీలో వైద్య శిబిరం



వెల్దండ: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం స్వస్థనారి స్త్రీశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక చిన్న పిల్లల వైద్య నిపుణులు మోతీలాల్ పరీక్షలు చేశారు. దాదాపుగా 100 మంది పిల్లలు, పెద్దలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. డాక్టర్ లక్ష్మణ్, సింధు, సిబ్బంది శ్రీనివాస్, ఆజాద్, మురళీకృష్ణ, కవిత, శ్రీనివాస్, గోవర్ధన్, లక్ష్మణ్, జహంగీర్‌బీ, తదితరులు ఉన్నారు.

మన్ననూర్: స్వస్థినారీ శక్తి కుటుంబ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆర్థోపెడిక్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మందికి ఆర్థోనిపుణులు వెంకట్‌రెడ్డి పరీక్షలు చేశారు. ఎముకల వ్యాధితో బాధపడుతున్న 32 మందిని గుర్తించారు. వైద్యాధికారులు సుధాకర్, గౌతమ్, నాయకులు సంబు శోభ, సిబ్బంది మార్తమ్మ, రాజేశ్వరి, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

వెల్దండ: మండలంలోని దుబ్బతండాకు చెందిన జర్పుల వసంతకు సీఎంఆర్‌ఎస్ నుంచి రూ.22500, స్వప్నకు రూ.12,500, భవానీకి రూ.15 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శుక్రవారం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. శ్రీనునాయక్, కార్యకర్తలు ఉన్నారు.

ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి



కల్వకుర్తి రూరల్: దసరా, దీపావళి, కార్తీక మాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని వ్యాపారవేత్త భావండ్ల మధు కోరారు. శుక్రవారం సాయంత్రం ఉత్సవాలకు సంబంధించి హిందూ ఐక్యవేదిక నాయకులకు రూ.25,116 లను అందజేశారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

పంచముఖికి ప్రత్యేక బస్సు

కొడేరు: ప్రతి అమావాస్య సందర్భంగా పంచముఖి దర్శించుటానికి కొల్లాపూర్ డిపో నుంచి ప్రత్యేక బస్సును ఏర్పాటు చేస్తున్నట్లు విలేజీ బస్సు అధికారి మహమ్మద్ ఖాజా తెలిపారు. ఉదయం 10 గంటలకు కొల్లాపూర్ నుంచి బయలుదేరుతుందని పంచముఖీతో పాటు బీచుపల్లి, అలంపూర్ జోగులాంబ, ఆలయాలను దర్శించుకోవచ్చన్నారు. వివరాలకు సెల్: 94942 72454 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి



ఆర్డీఓ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్/నాగర్‌కర్నూల్ క్రైం: ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత తహసీల్దార్ల వారీగా పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాలకు సంబంధించిన సమస్యలపై విచారణ చేసి, భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను సమీక్షించారు. 2002లో నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఉన్న 189 పోలింగ్ కేంద్రాలు ఉండగా ప్రస్తుతం 270 కేంద్రాలుగా పెరిగిన నేపథ్యంలో, ఆయా కేంద్రాల్లోని ఓటర్ల జాబితాను సరిచూసి, మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్డీఓకు ఆదేశించారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హులకు ఆమోదం తెలపాలని ఆయన అధికారులు సూచించారు. అదేవిధంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్డీఓ సురేష్, జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ సంగప్ప, పీడీ డీఆర్డీఏ చిన్న ఓబులేసు, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, రమేష్, తదితరులు

ఆకస్మిక తనిఖీ

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని దేశి ఇటిక్యాలలో బస్తీ దవాఖానను కలెక్టర్ బదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రక్తపరీక్షల గది, మందులు అందించే గది, ఇన్‌పేషెంట్ వార్డు, బెడ్లు, టాయిలెట్లు, వ్యాక్సినేషన్ విభాగాలను పరిశీలించారు. మెరుగైన సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ రవి, వైద్యులు ఉన్నారు.

ఉపాధ్యాయుల ముందస్తు అరెస్టు

అచ్చంపేట రూరల్: దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై శుక్రవారం హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద తలపెట్టిన ధర్నాకు వెళ్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్. కృష్ణ, కార్యదర్శి శ్రీధర్‌శర్మ, నాయకులు చిన్నయ్య, శంకర్, తిరుపతయ్య, రమాదేవి,బాల్‌రాజ్, బాబూరావు, కురుమయ్య, రాములు పాల్గొన్నారు.

తాండ్ర విద్యార్థికి మెడికల్ సీటు



కల్వకుర్తి రూరల్: మండలంలోని తాండ్ర గ్రామానికి చెందిన ప్రసన్నకుమార్ నీట్ పరీక్షలో 465 మార్కులు సాధించి ఎస్సీ కేటగిరిలో 3455 ర్యాంకు సాధించారు. శనివారం నిర్వహించిన కౌన్సిలింగ్ లో ఉస్మానియా మెడికల్ కళాశాలలో సీటు లభించింది. దీంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రసన్నకుమార్ ను అభినందించారు.

ప్లేట్లు, గ్లాసులను పంపిణీ

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని సుభాష్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం మానవత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ రమ్య, సౌజన్యలు ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల విద్యార్థులకు చేయూతనిస్తామని పేర్కొన్నారు.

అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ మండల కమిటీ ఎన్నిక

కొల్లాపూర్: సీఐటీయూ అనుబంధ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ కొల్లాపూర్ కమిటీని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శివవర్మ సమక్షంలో శుక్రవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలిగా హుస్సేనమ్మ, ప్రధాన కార్యదర్శిగా నీరజ, ఉపాధ్యక్షురాలుగా నిర్మలమ్మ, రేవతి, డి.లక్ష్మీ, రమాదేవి, సహాయ కార్యదర్శులుగా లక్ష్మీ, పార్వతమ్మ, జ్యోతి, వెంకటమ్మ, కమిటీ సభ్యురాలుగా గోవిందమ్మ, వరలక్ష్మి, అనుజ్యోతి, పారిజాత, అలివేల, ఆదిజ్యోతి, సులోచనమ్మ, జయమ్మ, రేవతి, అనిత, శాంత, లక్ష్మీదేవమ్మలను ఎన్నుకున్నారు.

సైన్స్ ఉద్యమ నేత నరేందర్ వర్ధంతి

ఉప్పునుంతల: మండల కేంద్రంలో సైన్స్ ఉద్యమ నేత నరేందర్ వర్ధంతిని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. నరేందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు, నాయకులు శ్రీను, అంజి, రమేష్, బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి



నాగర్‌కర్నూల్ రూరల్: పంచాయతీ కార్మికుల మూడు నెలలు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీడీఓ చెన్నమ్మకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు రామకృష్ణ, శాంతయ్య, సిరాజు, యూసుఫ్, మల్లేష్, వెంకటయ్య, బాలస్వామి, తిరుపతయ్య, బాల్ చెన్నయ్య, ఆరిఫ్ హనుమంతు తదితరుల పాల్గొన్నారు.

యువతి అదృశ్యం: కేసు నమోదు

నాగర్‌కర్నూల్ క్రైం: యువతి అదృశ్యమైన ఘటనపై శుక్రవారం కేసు నమోదైనట్లు ఎస్ఐ గోవర్ధన్ శుక్రవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీకి చెందిన చంద్రిక గురువారం సినిమాకు వెళ్లన్నానని ఇంట్లో చెప్పి వెళ్లింది. ఎంతకీ తిరిగి రాకపోవడంతో యువతి తల్లి మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

'108'లో ప్రసవం

వంగూరు: మండలం నర్సంపల్లికి చెందిన విజయ శుక్రవారం పురుటినొప్పులతో బాధపడుతుండడంతో కుటుంబసభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. నర్సంపల్లి గ్రామం నుంచి కల్వకుర్తి ఆస్పత్రికి తరలిస్తుండగా నొప్పులు అధికం కావడంతో 108 సిబ్బంది శ్రీశైలం, మౌనిక, ప్రతిమలు సాధారణ ప్రసవం చేసారు. తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నారని తెలిపారు.

పింఛన్ పెంచేవరకు పోరాడుతాం



పెంట్లవెల్లి: పింఛన్లు పెంచేవరకు పోరాడుతామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బంకలి కుర్మయ్య, అన్నారు. శుక్రవారం ఆయన పలు గ్రామాల్లో పర్యటించారు. పింఛన్లు రానివారి వివరాలు సేకరించారు. దివ్యాంగులతో సమావేశమయ్యారు. మండల అధ్యక్షుడు బంకలి కురుమయ్య, బత్తిని పరశురాం, జమ్ములయ్య పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై సమీక్ష



తిమ్మాజిపేట: మండలంలోని పలు గ్రామాలకు చెందిన బూత్‌లెవల్ ఆఫీసర్లతో శుక్రవారం తహసీల్దార్ రామకృష్ణయ్య ఓటర్ల జాబితాపై కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బీఎల్‌ఓలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మండలంలోని 26 గ్రామ పంచాయతీలకు గాను 12 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఓటరు జాబితాలో చనిపోయిన వారి పేర్లను గుర్తించాలని, ఒక్కో ఓటరు పేరు రెండుచోట్ల వస్తే తొలగించాలని తమ తమ పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని తహసీల్దార్ సూచించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఆయా గ్రామాల బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను వేగంగా పూర్తి చేయాలి

పెద్దకొత్తపల్లి: ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నర్సింహ అన్నారు. అవిల్లాలో ఇంటి నిర్మాణానికి శుక్రవారం ఆయన భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. నిబంధనల ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సత్యం, విష్ణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామస్వామి, మల్లేష్, సుధాకర్, నాగబాబు, బాల్‌నారాయణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తాడూరు: మండలంలోని 33 కేవీ సబ్‌స్టేషన్‌లో బ్రేకర్స్ మరమ్మతుల కారణంగా ఉదయం 11:00 గంటల నుంచి 3:00 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీరాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐతోల్‌తోపాటు బలాన్‌పల్లి, లచ్చిరాం తండా, సిర్సవాడ, పాపగల్, గోవిందాయపల్లి, అంతారం, వెలుగొండ కాలని, చుట్టబండ తండా, గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



కందనూలు: నాగర్‌కర్నూల్ జిల్లా నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థికి అరుదైన గౌరవం దక్కింది. బిజినేపల్లి మండలం లింగసానిపల్లి గ్రామానికి చెందిన ఆర్. శివకుమార్ డిగ్రీ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతూ గుజరాత్‌లో జరగనున్న ఎన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్ డే సెలక్షన్లకు ఎంపికయ్యాడు. శుక్రవారం ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మదన్‌మోహన్ విద్యార్థిని సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఉమాదేవి, అధ్యాపకులు అంజయ్య, వనిత, కోదండరాములు, రామకృష్ణ, దశరథం, రమ్య పాల్గొన్నారు.

బాలికలు అన్నిరంగాల్లో రాణించాలి



తెలకపల్లి: బాలికలు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరాం ఆర్యా అన్నారు. శుక్రవారం మండలంలోని రాకొండ కస్తూర్బాగాంధీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ బాలకలకు ఏదైన సమస్య వస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ ఉచిత సహాయం కోసం 15100 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ప్రిన్సిపాల్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కొల్లాపూర్: నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టులో న్యాయవాది సాయికుమార్‌పై దాడిని ఖండిస్తూ శుక్రవారం పట్టణంలోని కోర్టు గేట్ ఎదుట న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విధుల బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎస్.నిరంజన్ మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ కల్పించాలన్నారు. న్యాయవాదులు భాస్కర్‌రెడ్డి, వసంతరెడ్డి, నజీరోద్దీన్, శ్రీహరి, మనోహర్, మధుసూదన్‌రావు, మోహన్‌లాల్, బాలస్వామి, రామలక్ష్మమ్మ, రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

దాడులు చేసిన వారిని శిక్షించాలి

కల్వకుర్తి టౌన్: న్యాయవాదులపై దాడులు చేసిన దుండగులకు కఠిన శిక్ష విధించాలని కల్వకుర్తి బార్ అసోసియేషన్ న్యాయవాదులు డిమాండ్ చేశారు. శుక్రవారం కల్వకుర్తి కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించి కోర్టు ఆవరణంలో నిరసన తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ ఆవరణలో న్యాయవాదులపై కక్షిదారులు దాడిచేయడాన్ని ఖండించారు. బార్‌అసోయేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, న్యాయవాదులు వెంకట్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌గౌడు, లక్ష్మీనారాయణ, మల్లేష్, వెంకరమణ, రామ్‌గోపాల్, నాగరాజు, శివకుమార్, నాగరాజు, ప్రశాంత్, శివకుమార్, నరేందర్ ఉన్నారు.

విద్యావంతులను చేయడమే ఉల్లాస్ లక్ష్యం



మాట్లాడుతన్న డీఆర్‌పి నిరంజన్

తిమ్మాజిపేట: మహిళా సంఘాల్లో నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకే ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిస్ట్రిక్ రీసోర్స్ పర్సన్ నిరంజన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రలో ఎంఈఓ సత్యనారాయణశెట్టి పర్యవేక్షణలో ఉల్లాస్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీసీలు నాగరాజు, యాదమ్మ, వెంకటేశ్వరమ్మ, తిరుపతమ్మ, వీఓఏలు పాల్గొన్నారు.

చదువుమానేసిన వారిని గుర్తించాలి

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో చదువు మానివేసిన వారిని గుర్తించి వారిని చదువుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉన్నత పాఠశాల నిర్వహించిన ఉల్లాస్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఓ చిట్టెమ్మ, హెచ్‌ఎం అనిల్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి



వెల్దండలో మాట్లాడుతున్న డీఈఓ రమేష్‌కుమార్

వెల్దండ: మహిళ సంఘాల్లోని నిర్లక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని డీఈఓ రమేష్ కుమార్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు, మహిళా సంఘాల సీసీలు, వీఓఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్‌కుమార్ మాట్లాడుతూ ఉల్లాస్ యాప్‌పై అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణ పొందిన మహిళ సంఘాల సిబ్బందికి పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రుడు, నోడల్ అధికారి రవీందర్, ఏపీఎం శ్రీదేవి, ఆర్పీలు రాఘవేందర్, రాజు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని పాటించాలని డీఈఓ రమేష్ కుమార్ సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. హెచ్‌ఎం రవీందర్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఉల్లాస్‌పై శిక్షణ

లింగాల: అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ లక్ష్యమని మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వయోజన విద్య ఆధ్వర్యంలో శుక్రవారం నవభారత్ సాక్షరతా(ఉల్లాస్)పై ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 15 సంవత్సరాల పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలని ఎంఈఓ సూచించారు. శిక్షణలో రిసోర్సు పర్సన్‌లు బాలుఅజయ్, శివప్రసాద్ ప్రేరణాత్మక బోధన, నిజ జీవిత వినియోగస్థాయి, ప్రాథమిక స్థాయి గణిత నైపుణ్యాల బోధనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీఓటీ, వీఓలు, వీఓఏలు, సీసీలు శంకర్‌లాల్, రూప్‌సింగ్, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

ఏఐపై అవగాహన అవసరం

కొల్లాపూర్: ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ)పై విద్యార్థులకు అవగాహన అవసరమని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) మాస్టర్ ట్రైనర్ అజయ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఏఐపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పట్టణంలోని పలు కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అజయ్‌రెడ్డి మాట్లాడుతూ ఏఐ ప్రాముఖ్యత, వినియోగం, భవిష్యత్తు అంశాలను వారు వివరించారు. ఏఐలో ప్రావీణ్యం సాధించే వారికి ఉపాధి రంగాల్లో అవకాశాలు లభిస్తాయన్నారు. సాంకేతికతను మంచి పనులకు మాత్రమే వినియోగించాలన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, మహదేవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

చెంచులకు వైద్య పరీక్షలు

మన్ననూర్: నల్లమల అటవీ లోతట్టు ప్రాంతం, మన్ననూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లాపూర్ చెంచుపెంటలో శుక్రవారం పీఎం జన్‌మన్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటలో(గ్రామం) సీజనల్ వ్యాధులతో పాటూ స్వల్ప జ్వరాలతో బాధపడుతున్న వారితో పాటు రక్త పరీక్షలు బీపీ షుగర్, క్షయ, వ్యాధులతో పాటూ గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు మొత్తం 30 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వైద్యాధికారి మోహన్‌పాల్ నాయక్, స్టాఫ్ నర్స్ కావ్య, ఎల్‌టీ రాజు, సిబ్బంది ఆంజనేయులు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కాషాయ ధ్వజాలను ఏర్పాటు చేస్తాం

కల్వకుర్తి రూరల్: విజయదశమి పర్వదినం పురస్కరించుకొని పట్టణంలోని అన్ని ప్రాంతాలలో కాషాయ ధ్వజాలను ఏర్పాటు చేస్తామని హిందూ ఐక్యవేదిక నాయకులు తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసే కాషాయ ధ్వజాలను శుక్రవారం సిద్ధం చేశారు. దసరా, దీపావళి, కార్తీక మాసం సందర్భంగా కైలాసం గుట్టపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు హిందూ ఐక్యవేదిక నాయకులు చెప్పారు.

పోస్టాఫీసు విలీనాన్ని ఆపాలని వినతి



పెంట్లవెల్లి: గ్రామంలో ఉన్న పోస్టాఫీస్ విలీనాన్ని ఆపాలని మండలంలోని గోపులాపురం గ్రామస్తులు శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర తపాలా అసిస్టెంట్ డైరెక్టర్‌ను అనిల్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తపాలా అధికారి సానుకూలంగా స్పందించారని గ్రామస్తులు పేర్కొన్నారు. రైతులు వెంకటనర్సింహారెడ్డి, దామోదర్ రెడ్డి, తాడూరు విజయభాస్కర్‌రెడ్డి, సత్యనారాయణ, శివకుమార్‌లు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్



కోడేరులో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ, హెచ్‌ఎంలు

కల్వకుర్తి రూరల్: క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ పోటీలలో పాల్గొనే క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. వాలీబాల్ పోటీలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు విద్య, ఉద్యోగాలలో అవకాశాలు ప్రాధాన్యం ఉంటుందన్నారు. లభిస్తాయని చెప్పారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. ఎంఈఓ శంకర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, వ్యాయామ ఉపాధ్యాయులు యాదయ్య గౌడ్, ప్రసాద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

తిమ్మాజిపేట: మండలంలోని ఆవంచలో రెండు రోజులుగా కొనసాగిని మండల స్థాయి ఎస్‌జీఎఫ్ఐ క్రీడలల విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. కబడ్డీ, ఖోఖో పోటీలలో సీనియర్స్, జూనియర్స్ విభాగంలో బాలురు, బాలికలు ప్రథమ బహుమతి జెడ్పీహెచ్‌ఎస్ తిమ్మాజిపేట, సీనియర్స్, జూనియర్స్ బాలురు, బాలికల విభాగంలో రెండో బహుమతి గుడ్‌షెప్పర్డ్ పాఠశాల, సీనియర్ విభాగంలో బాలికలు కేజీబీవీ విద్యాలయం, జూనియర్ విభాగంలో బాలురు గొరిట జెడ్పీహెచ్‌ఎస్ గెలుచుకున్నాయి. ఖోఖో పోటీలలో సీనియర్స్, బాలురు, బాలికల విభాగంలో జెడ్పీహెచ్‌ఎస్ గొరిట, జూనియర్ విభాగంలో బాలురు, బాలికలు జెడ్పీహెచ్‌ఎస్ ఆవంచ, వాలీబాల్ సీనియర్, జూనియర్ విభాగంలో జెడ్పీహెచ్‌ఎస్ ఆవంచ, బాలికల విభాగంలో జెడ్పీహెచ్‌ఎస్ మారేపల్లి, జూనియర్ విభాగంలో బాలికలు జెడ్పీహెచ్‌ఎస్ తిమ్మాజిపేట గెలుచుకున్నాయి. అదేవిధంగా పద్యాల పోటీలలోను విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంలో మండల స్థాయి కబడ్డీ, ఖోఖో తదితర పోటీలు కస్తూర్బాగాంధీ పాఠశాలలో నిర్వహించారు. కబడ్డీ పోటీలో మోడల్ స్కూల్ విద్యార్థులు గెలుపొందారు. ఈ మేరకు శుక్రవారం విజేత జట్టుకు షీల్డుతో పాటు ప్రశంసాపత్రాలు అందజేసినట్లు ప్రిన్సిపాల్ రాఘవేంద్ర తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడలతో ఐకమత్యం

తెలకపల్లి: క్రీడలతో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని మహాత్మాజ్యోతిరావు పూలే పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి ఆయన శుక్రవారం బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం శోబన్‌బాబు, ప్రిన్సిపాల్ ప్రశాంతి, నరహరి, శివప్రసాద్, చంద్రశేఖర్, మల్లేష్, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'స్వచ్ఛభారత్'



అచ్చంపేటలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, బీజేపీ నాయకులు

కందనూలు: ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉయ్యాలవాడలో టౌన్ అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ఉయ్యాలవాడలో ప్రభుత్వ పాఠశాల పరిసరాలలో, అంబేడ్కర్ చౌరస్తా, బస్టాండ్ పరిసరాలలో కంప చెట్లను తొలగించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు సుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా మల్లెకేడి లక్ష్మణ్, జిల్లా కోశాధికారి రాజా రామేశ్వర్, ఎలిమ రాము, శ్రీకాంత్ శర్మ, మండల ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, బొట్టు శీను, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పెదబాబు, గుడ్లనర్వ వెంకటయ్య, బాలరాజ్, సూరిబాబు, నరేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

అచ్చంపేట రూరల్: ప్రజా సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం పురస్కరించుకుని సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అచ్చంపేటలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని వలపట్ల కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మంగ్యానాయక్, రేణయ్య, జానకి, శ్రీనునాయక్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొండనాగులలో..

బల్మూర్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా మండలంలోని కొండనాగులలో శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బాలస్వామి, ఉపాధ్యక్షుడు మల్లయ్య, శివాజీ, అనిల్, రామాచారి, సైదులు, ప్రకాష్, కార్యకర్తలు పాల్గొన్నారు.